రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## సీఎం చేతుల మీదుగా బీ-ఫారం అందుకున్న ఎమ్మెల్యే


సీఎం చేతుల మీదుగా బీ-ఫారం అందుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, అక్టోంబర్ 15, (ప్రభాతవార్త) :** భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో తన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీ-ఫారంలను ఆదివారం ప్రగతి భవన్‌లో అందజేశా రు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహితం ముఖ్యమంత్రి చేతుల మీదుగా బీ- ఫారంను అందు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే ముఖ్య మంత్రి కేసీఆర్ ఆశీస్సులు తీసుకొని వచ్చే ఎన్ని కల్లో తప్పక విజయం సాధించే దిశగా కదులుతున్నారు. అనంతరం మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ తదిత రులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రత్యేకంగా కలుసుకున్నారు.

## ఇబ్రహీంపట్నంలో 53 తులాల బంగారం పట్టివేత

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ నాగర్జు నాగర్ ప్రధాన రహదారిపై ఆదివారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు కార్లలల్లో 53 తులాల బంగారం పట్టుబడింది. సరైన పత్రాలు చూపిం చకపోవడంతో బంగారాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన బంగారాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అంద జేసినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.


పట్టుబడ్డ బంగారం

# ఫొటో కొట్టు.. మ్యాటర్ పెట్టు.. మా రూటే సపరేటు..

**కార్యక్రమం ఏదైనా నాయకులు, ప్రచార కర్తలు వారే**
**ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకునే ఓ పార్టీ తంతు ఇదీ**
**ఒక మ్యాటర్... నాలుగు ప్రచారాలు**

**షాద్‌నగర్, అక్టోంబర్ 15, (ప్రభాతవార్త) :** కార్యక్రమం చిన్నదా... పెద్దదా... అది ఏదైనా... ఫొటో కొట్టు... మ్యాటర్ పెట్టు. ఇదీ ప్రస్తుతం ఓ పార్టీలోని నాయకుల వ్యవహర శైలి... ప్రతి నిత్యం కార్యక్రమాలు నిర్వహించాలి ఆ ఫోటోలు, ఓ మ్యాటర్ సోషల్ మీడియాలో పోస్టు చేయాలి అంతే ఇకా... నాయకులం మేమే... ప్రచారకర్తలం మేమే... అంతా మా ఇష్టాం... మేం చెప్పిందే ప్రజలకు తెలియాలి... అదే నమ్మేయాలి... అనే విధంగా ఉంటుంది ఆ నాయకుల తీరు. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న ఓ పార్టీకి చెందిన పలువురు నాయకులు షాద్‌నగర్‌లో వ్యవహరిస్తున్న శైలి ఇదీ.

**కార్యక్రమం ఏదైనా... అంతా వారే**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఓ ప్రధాన ప్రతిపక్షా పార్టీగా చెప్పుకునే కొందరు నాయకులు పార్టీ పరంగా కానీ, ఇంకేదైనా కానీ కార్యక్రమం నిర్వహించినా లేదా హాజరైనా ఇక సోషల్ మీడియాలో మ్యాటర్, ఫోటోలు షురూ చేస్తునే ఉంటారు. వివిధ రకాల పోస్టులు, గంపేడు ఫోటోలతో గ్రూపులన్ని నింపేస్తుంటారు. ఎన్నికల వేళ ఈ తంతు మరీ ఎక్కువైపోయింది. వారికి ఇతరులు ఏం అనుకుంటున్నారన్నది అసలే అవసరం లేదు. ఫోటో గ్రాఫర్లు అంతకంటే అవసరం లేదు. తమ ప్రచారం తామే చేసుకుంటాం అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తారు.

**మ్యాటర్ ఒకటే... పోస్టులు మాత్రం అనేకం...**

సోషల్ మీడియాలో ఈ నాయకుల తీరు ఎలా ఉంటుందంటే... ఉదాహరణకు ఒక కార్యక్రమానికి నలుగురు నాయకులు హాజరయ్యారు అనుకుంటే ఇకా ఆ నలుగురు మాట్లాడి ప్రజలకు చెపాల్సిన విషయాలు చెపుతారు. ఆ తరువాత ఎవరీ దారిలో వారు సోషల్ మీడియాలో ఓ మ్యాటర్ కొన్ని ఫోటోలు వేస్తునే ఉంటారు. ఒక నాయకుడు మొదటగా ఆ కార్యక్రమంలో మాట్లాడిన సమాచారాన్ని షేర్ చేస్తే ఆ తరువాత మిగతా వారు ఆ మ్యాటర్‌ను కాఫీ చేసి పేర్లు మార్చుకొని తాము మాట్లాడినట్లు రాసుకొని, ఫోటోలు జోడిస్తారు




మరో గ్రూపుల్లో వేసేస్తుంటారు. పార్టీలో పెద్ద నాయకుడి నుంచి సామాన్య నాయకుడి వరకు అందరిది ఇదే తంతు...

**వీరి వ్యవహారంతో అనేక ఇబ్బందులు**

ఆ నాయకులు, వారి అనుచరులు వ్యవహరిస్తున్న తీరుతో చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒక కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ఆ సమావేశం వివరాలు ప్రజలకు తెలియజేయాలనుకోవడం తప్పు లేదు కానీ అదే పనిగా విపరీతంగా ప్రజలకు ఇబ్బందులు కల్గించేలా వ్యవహరించడమే బాధకరమైన విషయం. వీరు చేసే కార్యక్రమాలకు జర్నలిస్టులు సహితం అవసరం లేదు. అంతా వారే చేసుకుంటారు వారే పోస్టులు వేసుకుంటారు. వీరు వ్యవహరించే తీరుతో ముఖ్యంగా అన్నిట్లో ఒకే మ్యాటర్ ఉంటే అందులో ఏం ఉంటుంది ఇక కాపీ, పెస్టు తప్ప. ఈ రకం పోస్టులతో నాయకుల అనుచరులైతే ఇష్టానుసారంగా ఎన్ని గ్రూపులు ఉంటే అన్ని గ్రూపుల్లో వేసేస్తారు. ఇలాంటి వారికి అవతలి వారు ఏం అనుకుంటారో అనే ఆలోచనలే ఉండదు. మరీ ఇకనైనా ఇలాంటి నాయకులు సందర్భానుసారంగా వ్యవహరిస్తారో లేదో చూడాలి మరి... అదేవిధంగా వారి అనుచరులు సహితం మారుతారో లేదో వేచిచూడాల్సిందే. ఇదే విధంగా కొనసాగితే పబ్లిసిటీ కాదు కదా... అసలుకే ఎసరు వస్తుంది సుమా..!

## కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్15, ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బరిలో దిగనున్నారు. సోమవారం టీపీసీసీ ప్రకటించిన మొదటి విడత జాబితాలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కసిరెడ్డి నారాయణరెడ్డి పేరును ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నారాయణరెడ్డి టిక్కెట్టు దక్కించుకోవడం విశేషం. కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యావేత్తగా, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా ఈ ప్రాంతవాసులకు సుపరిచితులు. 2014లో సాధారణ ఎన్నికలలో కల్వకుర్తి అసెంబ్లీ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గౌరవప్రదమైన ఓటింగ్ శాతాన్ని సాధించి ఓటమి పాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరిన కసిరెడ్డి 2016లో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీగా గెలుపొందారు. తిరిగి 2022లో అదే స్థానం నుండి ఏకగ్రీవంగా ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. 2018, 2023 ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి కల్వకుర్తి టిక్కెట్టు ఆశించి భంగపడ్డ కసిరెడ్డి నారాయణరెడ్డి అక్టోబర్ మొదటివారంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్టు ఖరారు కావడంతో ఆయన అభిమానులు సంబురాలు చేసుకున్నారు.

## సుస్థిర పాలన అందించడం బిజెపితోనే సాధ్యం
### ఉపాధ్యాయ బిజెపి ఎంఎల్‌సి ఏవిఎన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఎవిఎన్‌రెడ్డి

**తాండూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం బిజేపితోనే సాధ్యమని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మహబూబ్‌నగర్, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల ఉపాద్యాయ బిజేపి ఎంఎల్‌సి ఎవిఎన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని వెంకోబా గార్డెన్‌లో జరిగిన బిజేపి నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యాకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్బంగా ఎవిఎన్‌రెడ్డి మాట్లాడుతూ బిజేపి నాయకులు, కార్యాకర్తలు యుద్ద సైనికుల్లా పనిచేయాలని అన్నారు. బిజేపి పార్టీకి ఓటు ఎందుకో వేయాలనే విషయాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన ఒక్క బిజేపి తప్ప మిగిలిన పార్టీలన్ని స్కాంలలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నాయని అన్నారు. కోవిడ్‌లాంటి సమయాలలో వాక్సిన్ తయారి చేసి బారత్ గొప్పతనాన్ని ప్రపంచ మొత్తానికి తెలియ జేసారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధి కోసం ప్రారంభించిన కార్యాక్రమం విఫలమైందని అన్నారు. జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, రాష్ట్ర కార్యావర్గ సభ్యులు మురళిక్రిష్ణగౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్ మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు. అధికార దాహం కోసం ఎమ్మెల్యే, మంత్రి ఒక్కటైన ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని, వారు తాండూరుకు చేసిందేమిలేదని విమర్శించారు. బిఆర్ఎస్‌పార్టీకి చెందిన వ్యక్తిని పార్టీకి రాజీనామ చేయించి కాంగ్రెస్‌లో చేర్పించి లోపాయికారి ఒప్పందంతో ప్రజలకు మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో కలిసికట్టుగా కృషిచేసి బిజేపి అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లి కన్వీనర్ రజనికాంత్, జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత, కౌన్సిలర్లు లలిత, బాలప్ప, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, నాయకులు శివకుమార్, భద్రేశ్వర్, రామ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

## బీఆర్ఎస్,కాంగ్రెస్ దొందు దొందే : మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

**కొడంగల్,అక్టోబర్ 15ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్రంలో ఈ సారి ఎన్నికల్లో విజయంతో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీ అముదాలపాడు జితేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతు గతంలో నీళ్ళు,నిధులు,నియామకాల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గత 10 సంవత్సరాల కాలంలో తెలంగాణాకు చేసిందేమిలేదన్నారు.తెలంగాణాలో గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ పిట్టకథలు తప్ప ఆయన పాలనలో ఓ ఒక్క హామీ పూర్తికాలేదన్నారు. కులాలు, మతాలకు అతీతంగా సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో స్వప్రయోజనాల కోసమే కేసీఆర్ పాలన కొనసాగిందని,పదవులు, నిధులు అన్ని ఆయన కుటుంబానికి దక్కాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు,నిరుద్యోగులు,ప్రభుత్వ ఉద్యోగులు,దళితులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.1కోటి ఎకరాలకు సాగునీరరు అందిస్తామని చెప్పిన కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుతో


విలేకరులతో మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

కమీషన్‌లు దండుకొని గోదావరి తల్లిని హస్యాస్పదం చేశాడని ఆరోపించారు. 69జీఓ ద్వారా కొడంగల్,నారాయణపేట్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించే ప్రాజెక్టును మూలన పడేసిన కేసీఆర్ ఈ ప్రాంతాన్ని ఏడారిగా మార్చారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గెలిచాక మళ్ళీ అ ఎమ్మెల్యేలు బీఆర ఎస్‌లోకి వెళ్తారని బీఆర్ఎస్,కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందేనన్నారు.9 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సేవ,సుపరిపాలన,నిరుపేదల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు.మోదీ ప్రభుత్వం ఉచిత రేషన్,గ్రామాల అభివృద్ధి,వీధిలైట్లు,సీసీ రోడ్లు,పల్లె ప్రకృతి వనంలాంటి అనేక రకాల పనులకు నిధులు మంజూరీ చేస్తున్నదని చెప్పారు.హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారి,మహబుబ్‌నగర్-చించోళి జాతీయ రహదారి పనులకు కేంద్రం నిధులు మంజూరీ చేసిందని గుర్తు చేశారు.రైతుల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్ష కోట్ల రూపాయలు మంజూరీ చేస్తున్నారన్నారు.కొడంగల్ అసెంబ్లీ స్థానానికి పార్టీ టికెట్ ఎవరికి కేటాయించినా అందరు కలిసి పని చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడించడడే లక్ష్యంగా పనిచేయాలన్నారు.సమావేశంలో ఏపీ మిథున్‌రెడ్డి,సీనియర్ నాయకులు పున్నంచంద్‌లాహోటీ, బస్వరాజ్, కిసాన్‌మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కూర వెంకటయ్య, నారాయణపేట జిల్లా అద్యక్షులు పి.శ్రీనివాస్,జిల్లా ఉపాద్యక్షులు మదన్, కొడంగల్ తాలూకా కన్వీనర్ కుంద్రునర్సిములు, మోహన్‌రావు యాదవ్, బంటు రమేష్ చిట్లపల్లి కరాటే శ్రీనివాస్, పాండురంగం,నర్సిములు,శంకర్,సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తాం..ఆరు గ్యారంటీ స్కీంలు అమలు చేస్తాం
### డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహార్‌రెడ్డి


అన్నాసాగర్,పగిడ్యాల,బాగైపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

**యాలాల అక్టోబరు 15,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్‌ను ప్రజలు పాతర వేస్తారని వ్యాఖ్యనించారు. శనివారం యాలాల మండలంఓని పగిడ్యాల, బాగైపల్లి,అన్నాసాగర్ తదితర గ్రామం లో పర్యటించిన మనోహర్‌రెడ్డికి జనాలు బ్రహ్మరథం పట్టి ఘనస్వాగతం పలికారు. భారీ ఎత్తున అన్నాసాగర్,పగిడ్యాల గ్రామలకుచెం దిన పలువురు బిఆర్ఎస్ సా యకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగ మనోహర్ రెడ్డి మా ట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మేలు కోరేఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు.ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయని తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. తాండూరరు నియోజకవర్గం అనుకున్నంత అభివృద్ధి సాధించలేదని ఆయన వాపోయారు.దేశంలోనే నంబర్‌వన్ నియోజకవర్గంగా తాండూరును అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే ప్రకటించడం హాస్యస్పదమన్నారు.తాండూరు నుంచి హైద్రాబాద్ వెళ్లే రహదారిని చూస్తే ఎమ్మె ల్యే ఏ పాటి అభివృద్ధి చేశాడో అర్థం అవుతోందని మనోహర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. యాలాల వద్ద 25 ఏండ్లుగా శివసాగర్ ప్రాజెక్టు నిర్మించలేక బిఆర్ఎస్ సర్కార్ చేతులెత్తేసిందని ఆయన విమర్శించారు.వాస్తవ విరుద్దంగా అధికార పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానన ఇందులో శంకించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.అన్నాసాగర్ గ్రామంలో సత్యనారయణరెడ్డి ఆద్వర్యంలో పలువురు అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు డాక్టర్ సంపత్‌కుమార్, శ్రీని వాస్‌రెడ్డి, భీమయ్య,సర్పంచు బస్వరాజ్ ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగ పగిడియాల ఉప సర్పంచు నర్సి ములు గౌడు,మాజీ ఉప సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి,రాములు,బిజెపి నాయకులు వెంకటయ్యతోపాటు సుమారు 200 మందికి పైగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బాగైపల్లిలో మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంరగేస్‌లో చేరారు. మనోహ ర్‌రెడ్డి పర్యటనలో ప్రజలు అడుగడుగునా నీరాజనాలుపలకడం విశేషం.

## మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థిగా తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ఖరారు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 15, ప్రభాతవార్త**

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టిపిసిసి ఉపాధ్యక్షులుగా ఉన్న తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్)కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాంగ్రెస్ టికెట్ ఖరారు చేసింది. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగ 55మందికి కాంగ్రెస్ టికెట్స్ ఖరారు జరిగిన సంగతి తెలిసిందే. అయితే దీనిలో భాగంగానే మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్) బిసి సామాజిక వర్గానికి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఖరారు చేశారు. ఈ ఎన్నికల్లో తొలి జాబితాలోనే మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఖరారు కావటం ఓ చరిత్రగ చెప్పవచ్చు. ప్రతి ఎన్నికల్లో మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ చివరి జాబితాలో ఉండేదని ఈ సారి తొలగిజాబితాలోనే టికెట్ ఖరారు చేయటం చర్చనీయాంశంగ మారింది. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్‌ను ఆశించిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. మరీ పార్టీలో ఉంటారా లేక పార్టీ వీడుతారా, కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారా అనే విషయం చర్చనీయాంశంగ మారింది. మరో రెండు రోజుల్లో హరివర్ధన్‌రెడ్డి నిర్ణయాన్ని వెల్లడించవచ్చని సమాచారం. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటారని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నప్పటికీ హరివర్ధన్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరవచ్చని కూడ జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో హరివర్ధన్‌రెడ్డి నిర్ణయం ఎలా ఉంటుందనే విషయంపై ఆధారపడి ఉందని చెప్పవచ్చు.

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి పార్టీ నాయకులు కట్టుబడి ఉండాలి
### ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ రవీందర్‌రెడ్డి

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కూడ కట్టుబడి ఉండాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ఇర్రి రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఈ ఎన్నికల్లో పనిచేయాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పనిచేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్)కు కాంగ్రెస్ టికెట్ ఖరారు చేసినందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ క్యాడర్ పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్ని రకాలుగ యోచించి సర్వేల ఆధారంగ, సామాజికంగ పరంగ కాంగ్రెస్ టికెట్‌ను వజ్రేశ్‌యాదవ్‌కు ఖరారు చేసి ఉంటుందని భావిస్తున్నట్లు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ నాయకులుగ ఎవరికి టికెట్ వచ్చినా ఈ ఎన్నికల్లో కలిసి పనిచేస్తామని పలు సమావేశాల్లో చర్చించుకోవటం జరిగిందని దీనికి కాంగ్రెస్ నాయకులు అంతా కట్టుబడి ఉండి మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి పనిచేద్దామని ఆయన అన్నారు.

## మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ జయంతి

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త**

మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ 92వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం శామీర్‌పేటలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలామ్ చిత్రపటానికి ఆయనతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్ మాట్లాడుతూ ఓ శాస్త్రవేత్తగా, దేశానికి రాష్ట్రపతిగా అబ్దుల్‌కలామ్ రాణించి సేవాతత్పరుడుగా పేరు సంపాదించుకున్నారన్నారు. నర్సింహ్మారెడ్డి, ఎండి నిసార్‌అహ్మద్‌ఖాన్, రితేష్, మహేశ్, సంతోష్, రాజు, జహీర్, జీవన్ పాల్గొన్నారు.


చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దృశ్యం

# కాంగ్రెస్ పార్టీనీ వీడనున్న సుంకిరెడ్డి?

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం!... సింహం గుర్తుపై పోటీకీ ఎన్ఆర్ఐ ఆసక్తి!**


అభిమానుల సమావేశంలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్15, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ కీలకనేత, ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రెండుమూడు రోజులలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నట్లు సమాచారం. వచ్చే వారం ఆరంభంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఆశించగా టీపీసీసీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి కేటాయించింది. దీంతో మనస్థాపంకు గురైన సుంకిరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడ డానికి నిర్ణయించుకున్నట్లు సమాచారం. త్వరలోనే జాతీయ వామపక్ష జాతీయవాద రాజకీయ పార్టీ అయిన ఆలన'ఇండియా ఫార్వర్డు బ్లాక్' పార్టీలో చేరి కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికలలో సింహం గుర్తుపై పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఐక్యత ఫౌండేషన్ పేరిట స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటు చేసుకుని గత ఏడాది కాలంగా ప్రజలకు ఉచితంగా ఎన్నో రకాల సేవలందిస్తూ కల్వకుర్తి నియోజ కవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అనే నినాదంతో ప్రజలకు చేరువైన సుంకిరెడ్డి హస్తం పార్టీ టిక్కెట్టు ఆశించి ఈఏడాది ఆరంభంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో తనకంటూ బలమైన వర్గంను ఏర్పాటు చేసుకుని రాజకీయ అడుగులు వేస్తున్న రాఘవేందర్‌రెడ్డి నియోజకవర్గంలో టాక్ ఆఫ్‌ద టౌన్‌గా పేరుగాంచారు. పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసి మళ్ళీ జీవం పోశాడనే ఖ్యాతిని సంపాధించాడు. కాగా అన్యూహ్య పరిణామాల మధ్య కసిరెడ్డి నారాయణరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం, కాంగ్రెస్ పార్టీ కసిరెడ్డి నారాయణరెడ్డికే టిక్కెట్టు కేటాయించడంతో సుంకిరెడ్డి తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తుంది. దీంతో గత పదిరోజుల నుండి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో దశల వారీగా తన అనుచరులు, అభిమానులు, ప్రజలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని భవిష్య త్తుపై సమాలోచనలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి అసెంబ్లీ నుండి బరిలో ఉండాలని సుంకిరెడ్డి అభిమానులు ఒత్తిడి తేస్తుండడంతో ఆయన సింహం గుర్తుపై పోటీ చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

# టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మేడ్చల్ టికెట్ ఖరారుపై సమాధానం చెప్పాలి


హరివర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న దృశ్యం

**కీసర (మేడ్చల్ జిల్లా ప్రతినిధి)**

మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఖరారు విషయంపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వే రిపోర్టులను బయట పెట్టాలని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని కీసర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను ఆయన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిష్టానికి వ్యతిరేకంగ అభ్యర్థి ఎంపిక జరిగిందని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకునిగా చూడకుండ పార్ట్‌టైం నాయకులకు అవకాశంను రాష్ట్ర నాయకత్వం టికెట్ ఖరారు చేసిందని విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కలిసి సంఘీభావాన్ని తెలిపి మీ నిర్ణయమే మా నిర్ణయంగ కొనసాగుతామని పేర్కొనటం జరుగుతుందని హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే కీసరలో హరివర్ధన్‌రెడ్డి ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల,కార్యకర్తల సమావేశంలోకి టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న తోటకూర జంగయ్యయాదవ్ (వజ్రేశ్‌యాదవ్) హరివర్ధన్‌రెడ్డిని కలవటానికి విచ్చేయటంతో గో బ్యాక్ జంగయ్య అంటూ నాయకులు నినాదాలు చేశారు. దీంతో తోటకూర జంగయ్యయాదవ్ తిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగ హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సునీల్ కొనుగోలు, అధిష్టానం చేసిన సర్వే రిపోర్టులను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. సర్వేల ఆదారంగ గెలుపు గుర్రాలకు టికెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. విడుదల చేసిన జాబితా చూస్తే చేసిన సర్వేలను గాలికి వదిలేసినట్లుగా ఉందని అన్నారు. సాంప్రదాయ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు వెన్నుపోటు పొడుస్తున్నట్లుగ కాంగ్రెస్ నాయకత్వం పనిచేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పునపరిశీలన చేయకపోతే మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర నాయకత్వం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హరివర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. సర్వేలను బయట పెట్టి గెలిచే వారికే మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సర్వే రిపోర్టులను బేషరతుగా బయట పెట్టి గెలిచే అవకాశం ఉన్న నాలాంటి వారికి అవకాశం ఇవ్వాలని హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.


సమావేశంలో చేతులు ఎత్తి ఐక్యత చిహ్నం ప్రదర్శిస్తున్న వంశీచంద్‌రెడ్డి, అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనం ఖాయం
### ఏఐసీసీ కార్యదర్శి చల్లావంశీచంద్‌రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్15, ప్రభాతవార్త:** దశాబ్దకాలంగా ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసమర్థపాలనతో ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతారని వంశీచంద్‌రెడ్డి జోస్యం చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ఠాకూర్ బాలాజీసింగ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వంశీచంద్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీల స్కీంలను కసిరెడ్డినారాయణరెడ్డితో కలిసి వంశీచంద్‌రెడ్డి వివరించారు. గ్యారంటీ స్కీంల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వంశీచంద్‌రెడ్డి, నారాయణరెడ్డిలు కొనియాడారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఛీత్కారానికి గురికాకతప్పదన్నారు. సుధీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**మర్పల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త:** వికారాబాద్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసాద్‌కుమార్ సమక్షంలో మర్పల్లి మండలం నుడి భారీ చేరికలు ఉంటాయని తెలిసింది మర్పల్లి మండలం నుండి జిల్లా గ్రంధాలయ మాజి చైర్మెన్ కోండల్‌రెడ్డి సహకార సంఘం చైర్మెన్ ప్రవీన్‌రెడ్డి వైస్ చైర్మెన్ పసి మార్కెట్ ఉపాద్యక్షులు రామేశ్వర్ పలువురు డైరెక్టర్లు సర్పంచ్‌లు వారి అనుచరులతో పార్లీలో చేరుతున్నట్లు వారుతెలిపారు మర్పల్లి నుండి భారీ జనసమీకరణ చేస్తున్నారు బీఆర్ఎస్ మండల మాజి యువజన సంఘం అద్యక్షులు సురేష్ కోండల్‌రెడ్డి రామేశ్వర్ నాయకులు స్వచ్ఛందంగా వాహనాలు పెట్టి జనాలను సమావేశానికి తరలిస్తామని వారు తెలిపారు.

## ప్రజాసమస్యలే మా ఎజెండాగా పనిచేస్తాం
### బీఎస్పీ అభ్యర్థి క్రాంతికుమార్

**బంట్వారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలే మా ఎజెండాగా పనిచేస్తానని బహుజన సమాజ్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ అభ్యర్థి జి.క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఆదివారం బంట్వారం మండల పరిధిలోని సలబత్తాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని, ప్రభుత్వాలు సైతం సమస్యలను పక్కదారి పట్టించి చేతులెత్తిస్తున్నాయని దుయ్యబట్టారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనని గెలిపిస్తే, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించే దిశగా పనులు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అదే ధోరణితో పనిచేస్తున్నాయని, బీఎస్పీ మాత్రం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇలాంటి పార్టీని గెలిపించడం వల్ల నియోజకవర్గం, రాష్ట్రం అభ్యున్నతి సాధిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. మండల నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర


ముగిసిన మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర

**మొయినాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలో గత రెండు రోజులుగా జరిగిన మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర శనివారం రాత్రితో విజయవంతంగా ముగిసింది. అత్యంత ఉత్కంఠభరితమైన ఈ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన క్రీడోత్సవాల ముగింపులో సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి భీమ్ భరత్ మాట్లాడుతూ మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర అద్భుతంగా నిర్వహించారని అని నిర్వాహకులను కొనియాడారు. ఇటువంటి క్రీడా పోటీల వల్ల యువతలో పోటీ తత్వం, క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ దేశానికి క్రైస్తవ మిషనరీలు రాకపోయి ఉంటే అణగారిని జాతుల బతుకులు ఇంకా అంధకారంలోనే ఉండేవని అన్నారు. ఈ సమాజానికి విద్య, వైద్యం, ఆహారం అందించడంలో మిషనరీ సంస్థల పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ డి.భీంరాజ్ మాట్లాడుతూ ఆనాటి నుంచి క్రైస్తవ మిషనరీలు వచ్చి నిస్వార్థమైన సేవలు అందించడం వల్లే వైద్య, విద్యా రంగంలో పురోగతి కలిగిందని అన్నారు. హెచ్ఆర్‌సి యూత్ డైరక్టర్, మెథడిస్ట్ జిల్లా అధ్యక్షుడు పాడిగల ప్రణయ్, బోడ రాహుల్, చేవెళ్ల ప్రవచరణ్, పలువురు పాస్టర్లు, మిషనరీ సంఘాల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేవకుడు వీర్లపల్లికి కాంగ్రెస్ టికెట్
### కాంగ్రెస్ పార్టీశ్రేణుల్లో సంబరాలు

**నందిగామ, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించే విజయంగా పరిగణించే విజయ దశమి పర్వదినం ఇంకా వారం రోజులుండగానే నందిగామ మండలంలోని ఆయా గ్రామాల్లో విజయదశిమి వేడుకలను కాంగ్రెస్ అభిమానులు ముందుగానే జరుపుకున్నారు. జనం నచ్చిన మెచ్చిన జ నసేవకుడు వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేయడాన్ని హర్షిస్తూ ఆదివారం నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు నందిగామ మండల కేంద్రంలో టపాకాలు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, దేపల్లి కుమార్‌గౌడ్, ఎమ్మె సత్తయ్య, సీతారం, బొమ్మగల్ల నర్సింలు, టి.జంగయ్య, అంతయ్య పాల్గొన్నారు.

## శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** దసరా శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్ తదితర గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో నిర్వహకులు దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.

# తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ఎజెండా
### జెడ్పిటిసి జంగారెడ్డి


బిఆర్ఎస్‌లో చేరికలు అనంతరం ఎన్నికల సమరానికి బిఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న నాయకులు

**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనద్వారానే తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని జరుగబోయే ఎన్నికలలో మల్లి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు.జరుగబోయే ఎన్నికల సమాయత్త కార్యక్ర మాలలో బాగంగా మండల పరిది లోని సరస్వతిగూడ, అగర్మియాగూడ, జబ్బార్‌గూ డ, తిమ్మాపురం, లేమూరు, బైరాగిగూడ, బేగరికంచ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో వివిద పార్టీలనుండి వచ్చిన కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ కండు వాలను కప్పి పార్టీలో చేర్చు కున్నారు. ఈ సందర్బంగా ప్రజలను ఉద్దేశించి మా ట్లాడుతు సాదించుకున్న తెలంగాణల కేసిఆర్ నాయకత్వంలో అమలు జరుగుతున్న అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను జనరంజకంగా ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనందంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో అంజనేయస్వామి గుడిలేని గ్రామంలేదని అదేవిదంగా సిఎం కేసిఆర్ నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకం చేరని ఇల్లులేదని ఇది అతిశయోక్తి కాదని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. రాష్ట్ర మంత్రిగా బాద్యతలు నిర్వహిస్తునే నియోజకవర్గం అభివృద్ధిపైన ప్రజా సంక్షేమంపైన ప్రత్యేక దృష్టి పెట్టి రోజుకు 18 గంటలకు పైనే ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తుందన్నారు. సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని నియోజకవర్గం పరిదిలో డిగ్రి కళాశాలలు మెడికల్ కలేజీలు, లాకాలేజీ అనేక గురుకులాలు ఏర్పడ్డాయని కందుకూరు మండల పరిది లోనే 450 పడకల ప్రభుత్వ అసుపత్రి రానున్నదని ప్రజలకు ప్రధామైనవి విద్య, వైద్యం అని వాటిని ఈప్రాంత ప్రజలకు చేరువలోకి తెచ్చిన ఘనత సబితాఇంద్రా రెడ్డికే దక్కుతుందన్నారు. ఇక భారిపరిశ్రమలు వస్తున్నాయని ప్రపంచంలోని ప్రధాన పరిశ్రమలు తెలంగాణ వైపు చూస్తున్నాయని అది మహేశ్వరం నియోజకవర్గంతో ముడిపడి ఉన్నదన్నారు. అదేవిదంగా ఈ ప్రాంతం లోనే అంతర్జాతీయ విమానాశ్ర యం ఉన్నదని దానికితోడు హైద్రాబాద్,ఏయిర్పోర్ట్, నుండి కందుకూరు మండలం వరకు మెట్రో రైలు ఏర్పాటు కానున్నదన్నారు. ఇక వ్యవసాయ రంగానికి శాశ్వతంగా నీటి సమస్యను తీర్చడానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పతకం ద్వారా ఈ ప్రాంతానికి కృష్ణానీరు రానున్నదని ఇలాంటి అవకాశాలను ప్రజలకు దూరం కాకుండా ఉండాలంటే మల్లి సిఎం కేసిఅర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఈ ప్రాంతం నుండి బిఅర్ఎస్ పార్టీ తరపున పోటీచేస్తున్న సబితాఇం ద్రారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. విపక్షాల మాటలపైన ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని గతంలో వారి పాలన చూశారని నేడు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వారు అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూస్తున్నారని అందుకే నమ్మకంలేక వేరువేరుపార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ప్రత్యేక స్తానం ఉంటుందని అందరు సమన్వయంతో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాము, భూపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, పంచంజ్యోతి, బిఆర్ఎస్ నాయకులు మేఘనాద్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, లక్ష్మనర్సిం హ్మారెడ్డి, వట్నాల ఈశ్వర్‌గౌడ్, పున్నబిక్షపతి, రేవంత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సోలిపేట అమరేందర్‌రెడ్డి, ఎంపిటిసి కాకి రాములు, సర్పంచ్ సరళమ్మపాండు, కాకి ధశరథ, రాగనిక్రిష్న, డిల్లి పాండు పాల్గొన్నారు.


గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తద్యం : ఏనుగు జంగారెడ్డి

**కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలు ప్రజల పాలిట గుదిబండగా మారాయని ప్రజా జీవనం అస్త వ్యస్తమైందని ప్రజల సమస్యలు తీరాలన్నా వారిఅకాంక్షలు నెరవేరాలన్నా కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని వచ్చేది కాంగ్రేస్ ప్రభుత్వమేనని జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రేస్ పార్టీ చేపట్టిన గడపగడపకు కాంగ్రేస్ పార్టీ కార్యక్రమంలో బాగంగా కందుకూరు మండలంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఎస్ క్రిష్టానాయక్ అద్వర్యంలో బాచుపల్లి, పులిమామిడి, మాదాపూర్ గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమలలో బడంగ్‌పేట మున్సిపల్ మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి తో కలిసి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన కాంగ్రేస్ ఆదినాయకురాలు సోనియాగాంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే మాయమాటలతో అధికారంలోకి వచ్చిన బిఅర్ఎస్ ప్రజల అకాంక్షలను గుంగలోతొక్కిందన్నారు. ఇటు బిఅర్ఎస్ పార్టీ, అటు కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ ప్రజలకు ఇరగబెట్టింది ఏమి లేదని దొందు దొందేనని విమర్శించారు. మల్లి ఎన్నికలు వచ్చాయని ప్రజలకు లేనిపోని అశలు కల్పించేలా వాగ్దానాలు చేసి మల్లి అధికారం చేజిక్కించుకోవాలని ఉవ్విల్లూరతున్నారని అయినా ప్రజలు నమ్మేస్తితిలో లేరని అందుకే అయా పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రేస్ లోకి వచ్చి చేరుతున్నారని బాచుపల్లి గ్రామంనుండి అయా పార్టీల వారు కాంగ్రేస్ కండువాలుకప్పుకోవడం శుభసూచకమన్నారు. కాగ్రేస్ పార్టీ ప్రకటించిన అరు గ్యారంటీ పథకాలను చూసి భయపడిపోయిన బిఅర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటించిన హామీలు రాయితీల వారిగా ఇస్తామనడం హస్యాస్పదమన్నారు. రైతులకు రైతుబందు పథకం 16 వేలకు పెంచుతున్నామని ప్రకటించిన కేసిఅర్ రుణమాఫీ పథకాన్ని పక్కన పెట్టారన్నారు. కాంగ్రేస్ పార్టీ అధకారంలోకి రాగానే రూ 2 లక్షలు మాఫి ఎంతో ఉపయోగంగా ఉంటుందని సూచించారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రేస్ పార్టీ అని ప్రజల కస్టాలు తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ఎంపిపి శమంతప్రభాకర్‌రెడ్డి, నరసింహ్మారెడ్డి, కప్పాటిపాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, సరికొండ మల్లేష్, రాణాప్రతాప్‌రెడ్డి, సరికొండ జగన్, నరసింహచారి, బాబు, అఫ్జల్, సిద్దేశ్వర్‌గౌడ్, ప్రశాంతిరెడ్డి అయా గ్రామాల కాంగ్రేస్ శ్రేనులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా బిఆర్ఎస్ హామీలు
### ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవవార్త:** కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా సిఎం కెసిఆర్ ప్రకటించిన హామీలు ఉన్నాయని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నూతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ పేదలకు లబ్ధిచేకూరేల ఉన్నాయని కొనియాడారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నపూర్ణ పథకంతో రేషన్ షాపుల ద్వార సన్న బియ్యం అందజేస్తామని అదేవిదంగా రైతుబంధు సాయాన్ని విడతల వారిగా మొదటి సంవత్సరం రూ.12వేలకు పెంచి క్రమంగా ఐదు సంవత్సరాల్లో గరిష్ఠంగా రూ.15వేలకు పెంచుతామన్నారు.విడతల వారిగా ఐదు సంవత్సరాల్లో వృద్ధాప్య పింఛన్‌ను రూ.5వేలకు,దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెచుతామన్నారు. అర్హులైన మహిళలందరికి రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని అన్నారు.కెసిఆర్ భీమా-ప్రతి ఇంటికి ధీమా పథకం ద్వార రూ.5లక్షల భీమాను కల్పిస్తామని అదేవిదంగా,సౌభాగ్యలక్ష్మి పథకం ద్వార అర్హులైన మహిళలందరికి ప్రతినేల రూ.మూడు వేలు గృహభృతి అందజేస్తామని అన్నారు.అగ్రవర్ణ పేదలకు ప్రతి నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. అసైన్డ్ భూములకు పట్టా హక్కులు కల్పిస్తామని, పేదలకు ఇండ్ల స్థలాలు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు,ఉద్యోగులకు సీ.పీ.ఎస్‌పై అధ్యాయన కమిటీ నియమించి కమిటీ నివేదిక మేరకే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దేశంలో ఎక్కడలేని విదంగా ఆర్థిక పాలసీ,కరెంటు పాలసీ,త్రాగునీటి పాలసీ, ఇరిగేషన్ పాలసి,అగ్రికల్చర్ పాలసీ, దళిత్ పాలసీ, వెల్ఫేర్ పాలసీ,విద్యా పాలసీ, హెల్త్ పాలసీ, హౌసింగ్ పాలసీ, పరిశ్రమల పాలసీ వంటి అనేక అభివృద్ధి పనులు చేసామని చెప్పారు.ప్రస్తుతం అమలవుతున్న పాలసీలన్నీ యధావిధిగా కొనసాగిస్తామని అన్నారు.అదేవిదంగా అనాథలైన పిల్లల కోసం ప్రత్యేక పాలసీని తీసుకవస్తామని వివరించారు.ఈ హామీలతో పేదలందరికి మంచి జరుగుతుందని ఎన్నికల్లో మరో సారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కృపేష్,పార్టీ మండల అధ్యక్షులు బుగ్గరాములు,ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రాంరెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి తదితరులున్నారు.


విలేకరుల సామావేశంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


నర్సింహులుకు నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

## అయ్యవారిపల్లి రామలింగేశ్వర సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభ

**షాద్‌నగర్, అక్టోంబర్ 15, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారి పల్లిలోని రామలింగేశ్వర సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పులుసుమామిడి నర్సింహులు జ్ఞాపకార్థం ఆదివారం సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు తదితరులు హాజరై పులుసుమామిడి నర్సింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహులు యొక్క పొదుపు డబ్బులను క్లైమ్‌కు సంబంధించిన పత్రాలను అతని కుమారుడు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రమేష్‌కు సంఘం అధ్యక్షులు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి నర్సింహులు చేసిన సేవలను కొనియాడారు. గ్రామంలో ప్రతిఒక్కరు తమ డబ్బులను పొదుపు చేసుకోని భవిష్యత్తుకు ఉపయోగించుకునేలా ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడం ద్వార ఎంతో మందికి లబ్ధి చేరుకుతుందని అన్నారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నర్సింహులు ఆత్మకు శాంతి చేకూరాలని సంస్మరణ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కె.కృష్ణరాజు, సీఈఓ సుమంత్‌కుమార్ , సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టుల ప్రదానం


కరాటే కలర్ బెల్ట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**మేడ్చల్, అక్టోబర్ 15. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో ఆదివారం యూనివర్సల్ 369 షటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వయించారు. ఈ కరాటే పోటీలో 69 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్‌తో పాటు బెల్టులను ప్రదానం చేశారు. వీరందరూ నవంబర్ నెలలో మేడ్చల్‌లో నిర్వయించబోయే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనబోనున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ వెంచర్ అధ్యక్షుడు నరేందర్, వాంకం ఇంటర్నేషనల్ కరాటే ఫౌండర్ శ్రీకాంత్, యూనివర్సల్ 369 అసోసియేషన్ ఫౌండర్ సాయికుమార్, అక్షయ, వరుణ్‌తేజ్, మున్నా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో వజ్రేష్ యాదవ్‌కు టికెట్ కేటాయించడంతో నాయకుల వేడుకలు


మేడ్చల్‌లో టపాకాయలు కాల్చి వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ నేతలు

**మేడ్చల్, అక్టోబర్ 15. ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ప్రకటించడంతో మేడ్చల్ పట్టణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ చాప రాజు, నాయకులు రాఘవేందర్ గౌడ్, మహేష్, రాజు, నర్సింగ్ రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఇక ప్రజావాణి రద్దు : మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పోట్రు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 15, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ గౌతమ్ పోట్రు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణిని రద్దు చేయటం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాతనే ప్రజావాణిని తిరిగి యధావిధిగ నిర్వహి స్తామన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు. ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగ ప్రజలు గమనించాలని కలెక్టర్ గౌతమ్ పోట్రు సూచించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు

**బషీరాబాద్, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తి పై బషీరాబాద్ పోలీసులు ఆదివారం నాడు కేసు నమోదు చేశారు.ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన తలారి నర్సిములు అక్రమంగా మద్యం నిలువ చేసి విక్రయిస్తున్నాడని పక్కా సమాచారం మేరకు బషీరాబాద్ పోలీసులు తనిఖీలు నిర్వహించి 16లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.


దుర్గామాతకు పూజలు చేస్తున్న స్వాములు

## వైభవంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని షాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్‌నగర్ గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి మండపాలు విద్యుత్ కాంతులతో అలంకరించారు. మొదటి రోజు శ్రీబాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

**షాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల టికెట్ అభ్యర్థిగా షాబాద్ మండలం నరేడ్లగూడ గ్రామానికి చెందిన పామెన భీంభరత్‌ను ప్రకటించడంతో షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున్న బాణసంచ కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా అభ్యర్థి పామెన భీం భరత్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6డిక్లరేషన్‌లను ప్రతి ఇంటికి తీసుకుపోతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 డిక్లరేషన్లను అమలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవరాం, నాయకులు ఆశ్వక్‌అలీ, ప్రభాకర్, సుదర్శన్, ప్రభాకర్‌రెడ్డి, రాంచెందర్ ఉన్నారు.

## నందిశ్వరుడు పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మంచిరెడ్డి


పూజలు చేస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,నాయకులు కార్యకర్తలు

**యాచారం,అక్టోబర్15,ప్రభాతవార్త..** ముచ్చటగా మూడు సార్లు గెలిచిన ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డికిషన్‌రెడ్డి నాలుగోసారి గేలుపు కోసం భక్తి శ్రద్దలతో అంకుఠిత దీక్షతో మండల పరిదిలోని నందివనపర్తి గ్రామంలో ఆదివారం ఉదయం నందీశ్వరాలయంలో అనవాయితిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీరవిందర్‌రెడ్డి, ఎంపిటిసి వర్త్యవత్ రజితరాజునాయక్,గ్రామ అభివృద్దిలో బాగస్వాములైతున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి,ఉపసర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డి,పార్టి మండల అధ్యక్ష కార్యదర్శిలు కర్నాటి రమేష్‌గౌడ్,పాశ్చ బాష,నాయకులు కొంగళ్ళ జోగిరెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మేల్యే అనవాయితిగా నమ్మిన దైవంగా ప్రతిసారి నందిశ్వరుని మొక్కి ఎన్నికల ప్రచారానికి వేళ్ళతుంటారు కార్యక్రమంలో బాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. .గ్రామంలో అన్ని అభివృద్ది పనులకు సహకరించి అధిక నిధులు మంజూరు చేసారిని సర్పంచ్ పెర్కొన్నారు.నందివనపర్తి గ్రామంలో ప్రధాన రోడ్డు వేయడంతో దారులన్ని పక్కగా తయ్యారు అయ్యాయని కృత్తతలు తెలిపారు.కార్యక్రమం అనంతరం అనుచర గణంతో మాట్లాడుతూ ..నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ప్రతి ఒక్కరు వ్యక్తి అంకిత బావంతో పనిచేస్తే వారికి భవిషత్‌లో తము అండగా ఉంటామని బరోసా కల్పిస్తు దీమా వ్యక్తం చేశారు. ప్రజలో సంక్షేమ పథకాలు అందరిని అకట్టుకున్నాయని రాష్ట్రంలో ప్రజలు అందరు బీఅర్ఎస్ వైపు ఉన్నారని పెర్కోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**యాచారం,అక్టోబర్15,ప్రభాతవార్త..** అతివేగంతో కారు అదుపుతప్పి చెట్టుకు డికోనడంతో వ్యక్తి అక్కడి అక్కడే మృతిచెందిన సంఘటన యాచారం పోలిసుస్టేషన్ పరిదిలో అదివారం సాయంత్రం చోటుచేసుకుంది. సిఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం నల్గ్ండ జిల్లా చింతపల్లి మండలం కుర్మెడు గ్రామానికి చెందిన మహ్మద్ రఫి హైదరబాదు నుండి కుర్మెడు గ్రామానికి వెళ్ళుతున్నాడు. యాచారం మండల పరిదిలోని సాగర్ రహదారి పై తమ్మలోనిగుడ గేటు వద్ద అతి వేగంతో అదుపు తప్పి రోడ్డు ప్రక్కన గల చెట్టును డీకోట్టడంతో అక్కడి అక్కడే మృతిచేందినట్లు పెర్కోన్నారు. ఈ మేరకు కేసునామోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బెల్ట్ షాపులపై పట్టణ పోలీసుల ముమ్మర దాడులు


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**వికారాబాద్,అక్టోబర్ 15, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో వికారాబాద్ పట్టణ పోలీసులు మద్యం బెల్టు షాపులపై ముమ్మర దాడులు చేస్తున్నారు. ప్రతి నిత్యం బెల్టు షాపులపై దాడులు నిర్వహించి బాద్యులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణ సీఐ టంగుటూరు శ్రీను, ఎస్ఐ అనిత, ఇతర పోలీసు సిబ్బంది పట్టణంలోని బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో బెల్టు షాపు నిర్వహిస్తున్న గొల్ల శ్రీనివాస్‌గౌడ్ దుకాణంపై దాడులు నిర్వహించి, అతని వద్ద నుంచి దాదాపు రూ.30 వేల విలువ గల మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## సబ్సిడీ గొర్రెలు పట్టుకున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

**బొంరాస్‌పేట్,అక్టోబర్15,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ గ్రామంలో 12 యూనిట్ల సబ్సిడి గొర్రెలను ఆదివారం తెల్లవారుజామున కాంగ్రెస్‌పార్టీ నాయకులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక షెడ్యూల్ విడుదలైనప్పుడు సబ్సిడి గొర్రెలను పంపిణీ ఎలా చేస్తారని బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల కోడ్ వర్తించదా అని వారు ప్రశ్నిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా గుత్తి నుండి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి ఆరు యూనిట్లు,కొత్తూర్ గ్రామానికి ఆరు యూనిట్ల గొర్రెలను రెండు డిసిఎం వాహనాలలో తీసుకువస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు.దీనిపై ఎన్నికల కమీషన్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.సబ్సిడి గొర్రెలతో ఉన్న రెండు డిసిఎంలను పోలీస్‌ల రక్షణతో పశువైద్య కేంద్రానికి తరలించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జయకృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాముగౌడ్, రాజేష్‌రెడ్డి,అంజిల్‌రెడ్డి, రాంచంద్రరెడ్డి, మల్లికార్జున్, నరసింహనాయుడు, రవినాయక్,మల్లేషం, ప్రవీణ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి బి ఫాంతో నాయకుల సంబరాలు

## బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

**పాపన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మెదక్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి మరోమారు శాసనసభ స్థానం నుంచి బరిలో నిలిచేందుకు బిఆర్ఎస్ అధిష్టానం అవకాశం కల్పిస్తూ ఆదివారం బీఫాం అందచేయడాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని ఏడుపాయల ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాల ప్రారంభంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నుంచి బి ఫాం అందుకున్నట్లు తెలుసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్, ఏడుపాయల ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేశంగుప్తా, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

### మూడోసారి ఎమ్మెల్యేకు బిఫాం..సంబరాలు చేసుకున్న నాయకులు



బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ముచ్చటగా మూడోసారి మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు బిఆర్ఎస్ పార్టీ బిఫాంను అందుకున్నారు. సిఎం కెసిఆర్ భూపాల్‌రెడ్డికి ఆదివారం బిఫాం అందచేయడంతో బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, సర్పంచ్‌లు శివాజీరావు పాటిల్, సుధాకర్, నర్సింలు, రాము గొండ, మల్లేష్, సిద్దారెడ్డి, రాజు, మననూ, చంద్రకాంత్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ మెనిఫెస్టో విడుదల-సంబరాల్లో నాయకులు



బిఆర్ఎస్ నాయకులతో కలిసి సంబరాలు చేసుకుంటున్న పుష్పనగేష్

**రామచంద్రాపురం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ మెనిఫోస్టోను విడుదలచేయడంతోపాటు పటాన్‌చెరు సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి బీఫారం అందచేయడంతో రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ మెయిన్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సూచనలమేరకు నాయకులు టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, కుమార్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### రామచంద్రాపురంలో ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**రామచంద్రాపురం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో రాయసముద్రం ఎరువు కట్టపోచమ్మ గుడి వద్ద బతుకమ్మ, దసరా పండుగ జరుపుకునే తేదీలను ఖరారు చేసేందుకు డివిజన్ ప్రముఖులు ఆదివారం సమావేశం అయ్యారు. ఈనెల 21వ తేదీన బతుకమ్మ, 23వ తేదీన దసరాపండుగను జరుపుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యఓఉలు చందు సేటు కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, నాగయ్య, భాస్కర్, అంజయ్య, అమర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**నాగల్‌గిద్ద, అక్టోబరు 15,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండలంలోని కిషన్‌నాయక్, గోపినాయక్ తండాల అధ్యక్షులు విఠల్ జాదవ్‌రాథోడ్, మారుతి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు తేటతెల్లమయిందని, అందుకు ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు.

## బిఆర్ఎస్ మెనిఫెస్టో విడుదల సందర్భంగా సంబరాలు

**మెదక్, అర్బన్, అక్టోబర్15 ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ మెనిఫెస్టో విడుదల, మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి బీఫారం అందజేసిన సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదన్నర సంవత్సరాల్లో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. రైతుబంధు, రైతుభీమా, వృద్ధాప్య, ఆసరా ఫించన్లు, మిషన్ భగరీథ, వివిధ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వ్యవసాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో హాట్రిక్ విజయం సాధించి మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు.



సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

# కెసిఆర్ మోసపూరిత వాగ్ధానాలను నమ్మొద్దు

### మాజీ మంత్రి చంద్రశేఖర్



మాట్లాడుతున్న చంద్రశేఖర్

**జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** చేసిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం మరో మారు అధికారంలోకి వచ్చేందుకు మోసపూరిత వాగ్దానాలను సిఎం కెసిఆర్ చేస్తున్నారని, ప్రజలు కేసిఆర్ జూటా వాగ్దానాలను నమ్మొదని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయ కర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని మాడ్గి, ధనసిరి, గౌసాబాద్, ఔరంగనగర్, గుడ్‌పల్లిగ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో చంద్రశేఖర్ మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలను కేసిఆర్ చేయడం తగదని, ప్రజలు మరో మారు మోసపోవడానికి సిద్దంగా లేరన్నారు. పేదల సంక్షేమం కొరకు సోనియా గాంధీ తుక్కుగూడ సభలో 6 గ్యారంటీలను ప్రకటించారని గుర్తు చేశారు. పేదలకు రేషన్ కార్డుల ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న హామీలను ఎలా నెరవేరుస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో పేదలు ఆగమై పోయారని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేసిన హామీలను అమలు చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కేవలం సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ప్రాంతాలకు మాత్రమే నీరు వచ్చాయని, జహీరాబాద్ ప్రాంతానికి సాగునీరు వచ్చాయా అని ప్రశ్నించారు. తనను శాసనసభ మెట్లు ఎక్కిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మక్సూద్, ఎంపిపి గుండారెడ్డి, జడ్పీటిసి నాగిశెట్టి రాథోడ్, నాయకులు ఎంజి రాములు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శుక్లవర్దన్‌రెడ్డి, ఖాజా మియా, హర్షద్ పటేల్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.



శౌర్య జాగరణ యాత్రలో పాల్గొన్న బిజెపి నేత ఢిల్లీ వసంత్

## ఘనంగా శౌర్య జాగరణ యాత్ర

**జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పట్టణంలో ఆదివారం శౌర్య జాగరణ యాత్రను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీమాణిక్ ప్రభు వీధి నుంచి భవానిమాత ఆలయం వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఎక్కెలి శాఖ ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ యాత్రను నిర్వహించారు. ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర ఆనందగిరిమహారాజ్, న్యాల్‌కల్ మండలంలోని న్యామతాబాద్ విశ్వనంద గిరి మహారాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై యాత్రను పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు వేదమంత్రోచ్చరణల మధ్య యాత్ర వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేత ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ దేశ సంస్కృతీ సాంప్రయాదాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, మల్లికార్జున్ పాటిల్, చింతల్‌ఘట్ సుధీర్‌కుమార్, సురేష్ పూరి, నరేష్ పాటిల్, పూల సంతోష్, అశోక్ పాటిల్, బక్కయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దశంకరంపేటలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఎంపీపీ జంగం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన సునీతారెడ్డి

**నర్సాపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** యువ నాయకులు చింతకుంట శ్రీకాంత్ సోదరుడు గత వారం జిన్నారం మండలం బొల్లారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడిచేయి విరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఆదివారం నర్సాపూర్‌లోని వారి గృహానికి వెళ్లి గాయపడిన బాధితుడిని పరామర్శించింది. ఈ సందర్భంగా అన్ని విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, నాయకులు చింతకుంట నాగేశ్, నాయకులు సత్యం గౌడ్, సూరారం నర్సింలు, తొంట వెంకటేశ్, చౌటి బాల్‌రాజు, సుబ్రమణ్యం, 8వ వార్డు కౌన్సిలర్ పంబళ్ల రాంచందర్, కుమ్మరి నాగేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కాజిపేట సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మద్దూర్ అశోక్, పాంబండ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి వెంకటేశ్, పొట్టి ఇంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాముల పూజలో పాల్గొన్న రాజిరెడ్డి

**వెల్దుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడిని ధరించారు. గత 40 రోజుల నుండి మాల ధరించి కఠోర దీక్షలో ఉన్న స్వాములు ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి మాలాధారణతో మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, శబరిమలే వెళ్లే స్వాములు క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



టీడీపీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రమణారావు

## బిసిలకు మొండిచేయి చూపుతున్న బిఆర్ఎస్

### -టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రమణారావు

**వెల్దుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ బీసీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయమని టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రమణారావు అన్నారు. ఆదివారం వెల్దుర్తిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో టీడీపీ కార్యాకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా కాసాని జ్ఞానేశ్వర్ ఉన్నారని, గతంలో నర్సాపూర్ నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను చిన్నచూపు చూస్తుందని, సేవా కార్యక్రమాలు చేసిన వారిని మరిచి ఉన్నత వర్గాల వారికే టికెట్‌లు పంచుతున్నారన్నారు. బీఆర్ఎస్ హామీలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టి రాజు, సీనియర్ నాయకులు అఫ్జల్, సాయిబాబా, రామస్వామి, వివిధ గ్రామాల్లోని టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవికి పూజలు

**వెల్దుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో దుర్గా భవాని భక్తులు ఆదివారం శ్రీవెంకటేశ్వర ఆలయంలో దుర్గాభవాని మాతను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వేద పండితుల చేత పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కుమ్మరి నాగేశ్



నూతన కార్యవకర్గం

**నర్సాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యవర్గాన్ని నియోజకవర్గ కన్వీనర్ కుమ్మరి సురేందర్, పట్టణ అధ్యక్షుడు కుమ్మరి రమేశ్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కుమ్మరి నాగేశ్, నర్సాపూర్‌ను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షుడిగా కుమ్మరి ఆంజనేయులు పెద్దచింతకుంట, ఉపాధ్యక్షులుగా కుమ్మరి బోవయ్య రుస్తుంపేట్, కుమ్మరి మహేశ్ ఆవంచ, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి జ్ఞానేశ్వర్ నర్సాపూర్, కోశాధికారిగా కుమ్మరి గణేశ్ చిప్పల్‌తుర్తి, ప్రచార కార్యదర్శులుగా కుమ్మరి రమేశ్ జక్కపల్లి,, కుమ్మరి వెంకటేశ్ రుస్తుంపేట్, కార్యదర్శులుగా కుమ్మరి రాజు, రుస్తుంపేట్, కుమ్మరి ఆంజనేయులు లింగాపూర్, కుమ్మరి శ్రీరాము కాజిపేట్, సహాయ కార్యదర్శులుగా కుమ్మరి మహేశ్ బ్రాహ్మణపల్లి, కుమ్మరి విష్ణు చిప్పల్‌తుర్తి, కుమ్మరి రాజు పెద్దచింతకుంట, కుమ్మరి లక్ష్మణ్ చిన్నచింతకుంటలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కుమ్మరి నాగేశ్ మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## నేడు జోగిపేటలో బిఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

**జోగిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

సోమవారం జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్‌హాలులో అందోలు నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య తెలిపారు. ముందుగా హౌసింగ్‌బోర్డులో ఏర్పాటు చేస్తున్న పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం జోగిపేటలోని హనుమాన్ చౌరాస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీరామ ఫంక్షన్‌హాలులో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**అమీన్‌పూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య కాలనీ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ పటాన్‌చెరు ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి నూతనంగా పాడించిన పాటను ఆవిష్కరించారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యాలయం ఏర్పాటు చేసినందుకు అమీన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కాట శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మరో 45 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అధికారం చేపట్టిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త ఆరు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కాగా శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల 100 మంది కాంగ్రెస్‌లో చేరారు.

**ఆరు గ్యారంటీ పథకాలు గెలిపిస్తాయి...**

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు పార్టీని గెలిపిస్తాయని కాట శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ తులసి వనం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉసికె బావి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 500 గ్యాస్, 200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రతి మహిళకు రూ.2500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు లావణ్య శశిధర్‌రెడ్డి, మున్నా, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న కాట దంపతులు

## శ్రీమంగళగౌరీగా నల్లపోచమ్మ దర్శనం

**మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని బోరంగ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మతల్లి శ్రీదేవి నవరాత్రులను పురస్కరించుకుని మొదటి రోజైన ఆదివారం అమ్మవారిని శ్రీమంగళగౌరీదేవిగా అలంకరించి నవరాత్రులను ప్రారంభించారు. ఆదివారం ఉదయం ప్రాతఃకాల శేషముగా అభిషేకం నిర్వహించి శ్రీమంగళగౌరిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, అర్చకులు నాగయ్యస్వామి, సిద్దుస్వామి, శేఖంస్వామి, శ్రీకాంత్‌రెడ్డి స్వామిలు భక్తులతో వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి నారాయణఖేడ్ డిపో మేనేజరర్ మల్లేషయ్య, పిఆర్ఓ పాండు, కార్గో ఇంచార్జి సంతోష్‌కుమార్ చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా అమ్మవారి శోభాయాత్రలు

**పాపన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మొదటి రోజైన ఆదివారం అమ్మవారికి ప్రతిష్ఠించుకునేందుకు అమ్మవారి విగ్రహాలను ఆయా గ్రామాల్లో ఊరేగింపుగా ఆలయాలకు, గ్రామ ప్రధాన కూడళ్లకు తరలించారు. ఆయా గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను అందంగా అలంకరించి వాహనాల్లో ప్రతిష్ఠించుకుని భజనలు, కోలాటాలు ఆడుతూ అమ్మవారికి ఊరేగింపుగా తీసుకుపోవడంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పాపన్నపేటతోపాటు మండలంలోని లక్ష్మీనగర్, యూసుఫ్‌పేట, మల్లంపేట, చికోడ్, కొంపల్లి తదితర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించుకున్నారు. ఆయా కార్యక్రమల్లో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటి బాధ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సదాశివపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల 16వ తారీఖున సదాశివపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదాశివపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అత్యవసరంగా మరమ్మత్తులు చేయాల్సి ఉన్నందున ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాని సూచించారు.

## ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



బిజెపి నేత పులిమామిడి రాజును సన్మానిస్తున్న అర్చకులు

**సదాశివపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం మండల పరిధిలోని ఈశ్వరపురంలో నెలకొన్న శ్రీదుర్గామాత ఆలయంలో ఘనంగా ప్రారంభించారు. అర్చకులు అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని బిజెపినేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పులిమామిడి రాజుకు ఆశీర్వ చనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో బీజే వైఎం జిల్లా అధ్యక్షులు పవన్, బిజెపి నాయకులు రాంచందర్ మండల ఉపా ధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మల్లికార్జున్, బూత్ అధ్యక్షులు నర్సింహా, జగన్, అనంత సాగర్ ఎంపిటిసి రేణుక ప్రభాకర్, శ్రీనివాస్, తిర్మల్, బస్వరాజ్, సాయి, అరవింద్, మాణిక్యం, పిఎంఆర్ యువసేన అధ్యక్షులు హరీష్, అంజి, నందు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



మోర్గి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోర్గి చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగుతోంది. ఎస్ఐ సిద్దిరాములు పర్యవేక్షణలో వాహనాలను తనిఖీ కొనసాగుతోంది. రాష్ట్ర సరిహద్దు అయిన మోర్గి చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఆదివారం నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, నాగల్‌గిద్ద ఎస్ఐ సిద్దిరాములులు వాహనాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా మండలంలోని ముక్తాపూర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

## తడ్కల్‌లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

**కంగ్టి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి మూడోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డికి పోటీ చేసేందుకు సిఎం కెసిఆర్ బిఫాం అందచేయడం, బిఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రకటించడం పట్ల నాయకులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. తడ్కల్‌లో సర్పంచ్ గడ్డపు మనోహర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆంజనేయుల ఆధ్వర్యంలో నాయకులు పటాకులుకాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మూడవ మారు భూపాల్‌రెడ్డిని శాసన సభ తలుపులు తట్టేలా చేస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ మెనిఫోస్టోను విడుదల చేయడం, సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు బి ఫాం అందచేయడం ఆనందంగా ఉందని, మెనిఫోస్టో పేదల బతుకులు బాగుపడేలా ఉందని బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. నాయకులు పటాకులు కాలుస్తూ, స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోఇ ప్రధాన కూడళ్లలో బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో సాగిన సంబరాల్లో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు